Edit with WPS Office

# పుస్తక పరిచయం.

## Red Century When Communism Inspired Americans.

## ఎర్ర శతాబ్ది, కమ్యూనిజం అమెరికన్లకు ఉత్తేజాన్నిచ్చినప్పుడు!

అమెరికాలో దీర్ఘకాలం కమ్యూనిష్టు నాయకుడుగా ఉన్న యూజీన్ డెన్నిస్ (Eugene Dennis) 1947లో ఇచ్చిన ఉపన్యాసం వినడానికి హాజరైన జనంతో హాలు నిండిపోయింది.

పాట్రిక్ ఏ. బర్న్స్ / డ న్యూయార్క్ టైమ్స్ ఏప్రిల్ 29, 2017

ఎర్ర శతాబ్ది

వివియన్ గోర్నిక్ (VIVIAN GORNICK)

1962 లో ఒక ప్రదర్శనలో పాల్గొన్న పాతతరం కమ్యునిష్టుల నుద్దేశించి ప్రఖ్యాత లిబరల్ జర్నలిష్టు ముర్రే కేమ్ప్టన్ ఈ విధంగా ఉపన్యసించాడు: “నా జీవితకాలంలో నాకు చాలామంది కమ్యూనిష్టులు తెలుసు. వారెవరూ నేరస్తులు కారు. ఉద్యమకారులుగా వారు నాకు పరిచయం – మా మధ్య వేడివేడి చర్చలు జరిగేవి. ఈ దేశం మీకు న్యాయం చెయ్యనప్పటికీ, మిమ్మల్ని కన్న ఈ దేశం అదృష్టవంతురాలు. మిమ్మల్ని నిర్బంధించారు, వెంటాడారు, మీ ఫోను సంభాషణలు రహస్యంగా విన్నారు, మీ పిల్లల్ని కాల్చిచంపారు. ఇంత జరుగుతున్నా అదరక, బెదరక, చెక్కు చెదరని చిరునవ్వుతో, ధైర్యంగా నిలబడిన చాలా మంది నాకు తెలుసు. మీకివే నా వందనాలు. రానున్నది మంచికాలమని ఆశిస్తున్నాను”.

నా తల్లి ప్రేక్షకులలో ఉంది, ఆ రాత్రి ఇంటికి తిరిగివచ్చినాక ఇలా అంది: “ కమ్యునిష్టులు ఇక్కడ ఉండడం అమెరికా అదృష్టం. నిరంతరం ప్రజాస్వామిక దేశం అని చెప్పుకుంటున్న అమెరికాను ఇతరులందరికన్నా ఎక్కువగా వారు ముల్లుగర్రలతో పొడిచి ప్రజాస్వామ్య దిశగా నడిపారు”.

నా తల్లిదండ్రులు కార్మికవర్గ సోషలిష్టులు. 1940లో చివరి భాగం లోనూ, 50ల ప్రధమ బాగంలోనూ, తమను తాము “అభ్యుదయవాదులుగా” చెప్పుకొనే నా తల్లిదండ్రులు, వారి మిత్రుల మధ్య నేను పెరిగాను. అభ్యుదయవాదుల సామాజిక పొందిక చాలా సంక్లిష్టమైనది. దాని కేంద్రబిందువుగా కమ్యూనిష్టు పార్టీ పూర్తి కాల కార్యకర్తలూ, చిట్టచివరన  వామపక్ష అభిమానులూ, మధ్య మధ్యన పార్టీ సభ్యులూ, వారిని అనుసరించి ప్రయాణించే గౌరవనీయ సహ ప్రయాణీకులు ఉండేవారు.

నా చిన్నతనంలో నాకు ఈ వ్యత్యాసాలేమీ తెలిసేవికావు. మా “బ్రోంక్స్ అపార్ట్ మెంట్” కు వచ్చే వారూ, నిధులసేకరణలో పాల్గొనే వారూ, మాతో ప్రదర్శనలలో పాల్గొనేవారూ, మాతో మేడే కవాతులో పాల్గొనే వారూ, అందరూ అభ్యుదయవాదులే నా

Edit with WPS Office

దృష్టిలో. వంటింటి బల్లపై నల్ల రొట్టె, చిన్న చిన్న చేపలు తింటూ, టీ త్రాగుతూ అనేక విషయాలు మాట్లాడుకొనేవారు. అందులో ఒక్క ముక్కగూడా నాకర్థమయ్యేదికాదు, కానీ వారి వాక్చాతుర్యమూ, వారిచర్చల తీవ్రతా, అంతంలేని వారి వాక్ప్రవాహంలో ఇమిడిఉన్న వారి ఆశ నన్ను ఎల్లప్పుడూ ఉత్తేజితుడిని చేసేవి.

ఈ నీటిగొట్టాలు బాగు చేసేవారు (ప్లంబర్లు), ఇస్త్రీ చేసేవారు(ప్రెస్సర్లు),బట్టలు కుట్టేవారు వీరంతా ఒకే పడవ ప్రయాణికులు; వీరు తమతోపాటు తమ ఇరుకైన,బీదరికపు అనుభవాలనే కాక, సమాజాన్నే మార్చే ప్రత్యేక ఆసక్తుల్నికూడా వెంట తీసుకువెళ్ళేవారు. వీరు చర్చించడం మొదలుపెడితే రాజకీయాలు, నూతన ఆలోచనలు, చారిత్రక అంశాలూ అన్ని అందులో భాగంఅయ్యేవి. ఊరూ, పేరూ లేని స్థితినుండి బయటపడిన నేపథ్యంలో, తమహక్కులనూ. బాధ్యతలనూ గుర్తెరిగి మాట్లాడేవారు. వారు భూమి లేనివారే కాదు, తమస్వంత గాథ(రష్యావిప్లవం), తమస్వంత నాగరిక ప్రాపంచిక దృక్పథం (మార్క్సిజం)కూడా కల శ్రామికులు.

ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీలో చేరిన వేలాదిమంది కఠినశ్రమకోర్చేకార్మికులు(వస్త్ర పరిశ్రమలో పనిచేసే యూదులూ, పశ్చిమ వర్జీనియా గని కార్మికులూ, కేలిఫోర్నియాకు చెందిన పండ్లు ఏరుకొనేవారు)అనేది వాస్తవమైనప్పటికీ, మరి కొన్నివేలమంది విద్యాధికులైన మధ్యతరగతి(ఉపాధ్యాయులూ, శాస్త్రవేత్తలూ, రచయితలూ) వారు కూడా, పార్టీ నైతికాధికారానికీ, ఆకర్షణీయ నినాదాలకూ, అన్యాయాలకు వ్యతిరేకంగా అది జరిపే పోరాటాలకూ ఆకర్షితులై పార్టీలో చేరారనేది వాస్తవం.

చాలామంది కమ్యూనిస్టులు పార్టీ కేంద్ర కార్యాలయంలో అడుగుబెట్టడంగానీ, కేంద్రకమిటీ సభ్యులవ్వాలని కోరుకోవడంగానీ, విధాన నిర్ణయాలు చెయ్యడంలో భాగస్వాములవడంగానీ చెయ్యలేదు. కాని ప్రతి ఒక్క కార్యకర్తకూ తెలుసు యూనియన్లలోని పార్టీనాయకులు పారిశ్రామికశ్రామికుల ఐక్యతకు సూత్రధారులని. దక్షిణాదిలో పార్టీ లాయర్లు నల్లవారితరఫున పోరాడుతున్నారు, పార్టీ కార్యకర్తలు అప్పలాచియా (Appalachia)గనికార్మికులతో,కాలిఫోర్నియాలోని వ్యవసాయ కార్మికులతో, పిట్స్బర్గ్ లోని స్టీల్ కార్మికులతో, కలసి జీవించారు, పనిచేశారు, కొన్నిసందర్భాలలో ప్రాణాలు కోల్పోయారు. ఇదంతా వాస్తవరూపం దాల్చడంలో ప్రధాన పాత్ర పార్టీ నిర్మించిన ద ఇంటర్నేషనల్ వర్కర్స్ ఆర్డర్, ద నేషనల్ నీగ్రో కాంగ్రెస్ , ద అనెంప్లాయ్మెంట్ కౌన్సిల్ వంటి ప్రజాసంఘాలదే. ఆర్థిక మాంద్యం ఉన్నకాలమంతానూ, రెండవ ప్రపంచయుద్ధ కాలంలోనూ ఏదైనా కొత్త వుపద్రవం ప్రపంచంలో ప్రకటితమైతే, డైలీ వర్కర్ పత్రిక ప్రతులు క్షణాలలో అమ్ముడుపోయేవి.

ఇది ఒకవేళ ఇప్పుడు అర్థం చేసుకోవడానికి కష్టమని పించవచ్చు, కాని ఆరోజులలో, ఈ దేశంలో,మార్క్సిస్టు దృష్టి కోణంలో ప్రపంచ పీడితప్రజల ఐక్యత, కమ్యూనిస్టు పార్టీ దానిని ఆచరణలో పెట్టిన విధానం సాధారణ స్త్రీ పురుషులలో మానవత్వాన్ని హృదయాంతరాళాల నుంచి తట్టిలేపి,జీవితమెంతో గొప్పదని తెలియజెప్పి, జీవితాలకు ఒక స్పష్టత ఇచ్చింది. ఈ స్పష్టత, అంతరాత్మను తట్టిలేపి అనేకులను పార్టీతో అనుబంధమేకాదు, దానికి అంకితమైపోయారు. జీవితంలో సాధించిన ఏ ప్రేమ అయినా, ఏ (విజయ) ప్రతిఫలమైనా, సంపదైనా, పేరు ప్రఖ్యాతులైనా, ఈ అనుభవంతో సరితూగలేవు. ఇదే ఈ ప్రపంచమే సర్వస్వమై, ఈ సర్వస్వమైన

Edit with WPS Office

ప్రపంచమే కమ్యూనిష్టులు సదా విశ్వసనీయమైన విశ్వాస పాత్రులుగా చేసింది. వారిగుండెలనిండా నిండిఉన్న విశ్వాసమే,3ఏళ్ల పసిపాప గూడా చూడ గలిగిన, తననితానే సజీవంగా నమిలివేస్తున్న పోలీసు రాజ్యపు అవినీతిని ఎదుర్కొనేలాగా చేసింది.

ఏప్రిల్ 1956లో, సోవియట్ కమ్యూనిష్టు పార్టీ 20వ మహాసభలో కృశ్చేవ్ తన రహస్య ప్రసంగంలో “లెక్కకుమిక్కిలి స్టాలిన్ కాల భయంకర పాలనా” వివరాలను వివరించినప్పుడు నా వయస్సు 20 సంవత్సరాలు. నా తండ్రి వంటింటి బల్ల వద్ద రాత్రి తరువాత రాత్రి ప్రజలు తీవ్ర మైన ఆగ్రహానికి గురయ్యారు, ఏడ్చారు, చేష్టలుడిగి ఆకాశంవైపు దృష్టిసారించారు. నేను యువతకు సహజమైన ఉక్రోషంతో ఆగ్రహానికి గురయ్యాను. “అన్నీ అబద్దాలు, అబద్దాలు,విశ్వాసఘాతుకం, హత్య, అంతా సోషలిజం పేరున, సోషలిజం పేరున” అని వారిపై గొంతెత్తి అరిచాను. “కలవరానికి గుర్రై, గుండెలు బ్రద్దలై,వేచి చూద్దాం, ఇదంతా నిజమై ఉండదు, ఇది నిజంకాదు” అని వారు నన్ను బ్రతిమాలారు. కానీ అదే జరిగింది.(ఆ పెద్దలు అనుమానించినట్లుగానే “సోవియట్ కమ్యూనిష్టు పార్టీ 20వ మహా సభలో కృశ్చేవ్ చెప్పినవన్నీ కట్టు కథలనీ, ప్రతి మాట అబద్ధమేనని” గ్రోవర్ ఫర్ తన” కృశ్చేవ్ అబద్దలాడాడు” (Kruschev Lied) , “ప్రజాస్వామ్యవాది స్టాలిన్” (Stalin and His Struggle for Democratic reforms) వంటి పరిశోధనాత్మక పుస్తకాలలో సవివరంగా రాశాడు. అనువాదకుడు.)

20వ మహా సభలో కృశ్చేవ్ ఇచ్చిన రహస్య నివేదిక ప్రపంచ వ్యాపితంగా సంఘటిత కమ్యూనిష్టు ఉద్యమానికి పెను ప్రమాదాన్ని తెచ్చిపెట్టింది. అది ప్రచురితమైన ఒక వారంలోపే అమెరికాలో 30,000మంది పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్నారు. ఒక సంవత్సరం పూర్తయ్యేసరికి పార్టీ సభ్యత్వం 1919నాటి ప్రారంభ కాల సభ్యత్వం స్థాయికి పడిపోయింది: అమెరిక రాజకీయ చిత్రపటంలో ఒక చిన్న శాఖ(ముఠా)గా మిగిలిపోయింది.

అమెరికాలో కమ్యూనిష్టుపార్టీ సార్ధకమైన జీవితకాలం దాదాపు 40సంవత్సరాలు. ఈ 40సంవత్సరాల కాలంలో లక్షలాది అమెరికా పౌరులు ఏదో ఒకప్పుడు కమ్యూనిష్టు పార్టీ సభ్యులుగా ఉన్నారు. వీరిలో చాలామంది సాంఘిక వెలివేతకు గురయ్యారు, ఆర్ధికంగా, వృత్తిపరంగా నాశనం చెయ్యబడ్డారు, ఆఖరికి జైళ్ళపాలయ్యారు. ఎవరి జీవితాలైతే రాజకీయ చరిత్ర(పొలిటికల్ హిస్టరీ)తో ముడిపడి ఉందో, ఆ నిజమైన విప్లవకారుల జీవితంతో ఏ ఇతర అమెరికా పౌరుల జీవితాలను పోల్చలేము, వారు రెండు తరాల అమెరికా పౌరులు. వారిలానే చరిత్ర ఉంది – వారే ఒక చరిత్ర.

ద మెమోవర్ అఫ్“ద ఆడ్ వుమన్ అండ్ ద సిటీ” అనే పేరుతో ఈ మధ్యకాలంలో వచ్చిన పుస్తక రచయిత వివియన్ గోర్నిక్. Vivian Gornick.

A packed hall in 1947 for a speech by Eugene Dennis, a longtime leader of the Communist Party in the United States.

PATRICK A. BURNS / THE NEW YORK TIMES

Edit with WPS Office

APRIL 29, 2017
Red Century
By VIVIAN GORNICK

At a rally in New York City in 1962, the famously liberal journalist Murray Kempton said to an audience full of old Reds: “I have known many Communists in my life. I have not known them as criminals. I knew them once as activists — and we had our quarrels. But while this country has not been kind to you, it has been fortunate in having you. You have been arrested, you have been followed, you have had your phones bugged, you have had your children fired. Throughout this, I can think of numbers of you I have known who have remained gallant and pleasant and unbroken.” He added, “I salute you and I hope for times to be better.”

My mother was in the audience that night and said, when she came home: “America was fortunate to have had the Communists here. They, more than most, prodded the country into becoming the democracy it always said it was.”

My parents were working-class socialists. I grew up in the late 1940s and early ’50s thinking of them and their friends as what they themselves called “progressives.” The sociology of the progressive world was complex. At its center were full-time organizers for the Communist Party, at the periphery left-wing sympathizers, and at various points in between everything from rank-and-file party card holders to respected fellow travelers.

In my childhood, these distinctions did not exist for me. The people who came to our Bronx apartment or were present at the fund-raising parties we attended, the rallies we went to, and the May Day parades we marched in were all simply progressives. At the kitchen table they drank tea, ate black bread and herring, and talked “issues.” I understood nothing of what they said, but I was always excited by the richness of their rhetoric, the intensity of their arguments, the urgency and longing behind that hot river of words that came pouring ceaselessly from them.

They were voyagers on that river, these plumbers, pressers and sewing machine operators; and they took with them on their journey not only their own narrow, impoverished experience but also a set of abstractions with transformative powers. When these people sat down to talk, Politics sat down with them, Ideas sat down with them; above all, History sat down with them. They spoke and thought within a context that lifted them out of the nameless, faceless obscurity into which they had been born, and gave them the conviction that they had rights as well as obligations. They were not simply the disinherited of the earth, they were proletarians with a founding myth of their own (the Russian Revolution) and a civilizing worldview (Marxism).

While it is true that thousands of people joined the Communist Party in those years because they were members of the hardscrabble working class (garment district Jews, West Virginia miners, California fruit pickers), it was even truer that many more thousands in the educated middle class (teachers, scientists, writers) joined because for them, too, the party was possessed of a moral authority that lent shape and substance, through its passion for structure and the eloquence of its

Edit with WPS Office

rhetoric, to an urgent sense of social injustice.

Most Communists never set foot in party headquarters, laid eyes on a Central Committee member, or were privy to policy-making sessions. But every rank-and-filer knew that party unionists were crucial to the rise of industrial labor; party lawyers defended blacks in the South; party organizers lived, worked, and sometimes died with miners in Appalachia; farm workers in California; steel workers in Pittsburgh. What made it all real were the organizations the party built: the International Workers Order, the National Negro Congress, the Unemployment Councils. Whenever some new world catastrophe announced itself throughout the Depression and World War II, The Daily Worker sold out in minutes.

It is perhaps hard to understand now, but at that time, in this place, the Marxist vision of world solidarity as translated by the Communist Party induced in the most ordinary of men and women a sense of one's own humanity that ran deep, made life feel large; large and clarified. It was to this clarity of inner being that so many became not only attached, but addicted. No reward of life, no love nor fame nor wealth, could compete with the experience. It was this all-in-allness of world and self that, all too often, made of the Communists true believers who could not face up to the police state corruption at the heart of their faith, even when a 3-year-old could see that it was eating itself alive.

I was 20 years old in April 1956 when Nikita Khrushchev addressed the 20th Congress of the Soviet Communist Party and revealed to the world the incalculable horror of Stalin's rule. Night after night the people at my father's kitchen table raged or wept or sat staring into space. I was beside myself with youthful rage. "Lies!" I screamed at them. "Lies and treachery and murder. And all in the name of socialism! In the name of socialism!" Confused and heartbroken, they pleaded with me to wait and see, this couldn't be the whole truth, it simply couldn't be. But it was.

The 20th Congress report brought with it political devastation for the organized left around the world. Within weeks of its publication, 30,000 people in this country quit the party, and within the year it was as it had been in its 1919 beginnings: a small sect on the American political map.

The effective life of the Communist Party in the United States was approximately 40 years in length. Hundreds of thousands of Americans were Communists at one time or another during those 40 years. Many of these people endured social isolation, financial and professional ruin, and even imprisonment. They were two generations of Americans whose lives were formed by political history as were no other American lives save those of the original Revolutionists. History is in them — and they are in history.

Vivian Gornick is the author, most recently, of the memoir "The Odd Woman and the City."

Follow The New York Times Opinion section on Facebook and Twitter (@NYTopinion), and sign up for the Opinion Today newsletter.